క్లుప్తంగా

అభయాంజనేయునికి అన్న కూటాభిషేకం


అన్న కూటాభిషేకం అలంకరణలో అభయాంజనేయస్వామి

విజయనగరం టౌన్: స్థానిక సిటీ బస్టాండ్ వద్దనున్న కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో కొలువైన అభయాంజనేయస్వామికి మంగళవారం అన్న కూటాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వికె.గాయత్రీ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి వేకువజాము నుంచి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కులగణన సర్వేపై శిక్షణ


సమావేశంలో మాట్లాడుతున్న మాస్టర్ ట్రైనీ శ్రీనివాసరావు

భోగాపురం: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో మండలంలో ఈ నెల 27 నుంచి వారం రోజుల పాటు నిర్వహించబోయే కులగణన సర్వేపై మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో మాస్టర్ ట్రైనీస్ కొరాడ శ్రీనివాసరావు, భాస్కరరావు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీఓ నీలం అప్పలనాయుడు, ఈఓపీఆర్డీ సురేష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పక్కాగా కుల గణన

నెల్లిమర్ల: కులగణన పక్కాగా నిర్వహించాలని తహసీల్దార్ డి.ధర్మరాజు, ఎంపీడీఓ జి.రామారావు, గరివిడి తహసీల్దార్ టి.గోవిందరావు సూచించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కులగణనపై పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని 16 సచివాలయాల పరిధిలో వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి కులగణన పక్కాగా చేయాలని సూచించారు. సమావేశంలో ఈఓపీఆర్డీ కె సింహాద్రి, పలువురు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం


గాయపడిన శంకర్రావుకు నగదు సాయం అందజేత

పూసపాటిరేగ: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన నెల్లిమర్ల మండలం సతివాడ పంచాయతీ కార్యదర్శి దాలి శంకర్రావుకు ఈఓపీఆర్డీ శ్రీనివాసురావుతో పాటు పూసపాటిరేగ పంచాయతీ కార్యదర్శులు ఆర్థిక సహాయం మంగళవారం అందజేశారు. ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూ.50 వేలు నగదు సహాయాన్ని అందజేసారు. కార్యక్రమంలో కార్యదర్శులు ఉమాశంకరి, సత్యనారాయణ, రమణ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశయన కులస్తుల అభివృద్ధి కోసం పర్యటన

నెల్లిమర్ల: శ్రీశయన కులస్తుల అభివృద్ధి, ఐక్యత కోసం గ్రామాల్లో పర్యటిస్తున్నానని శ్రీ శయన కార్పొరేషన్ చైర్మన్ దండి పంకజాక్షణ దేవ్ పేర్కొన్నారు. స్థానిక సెగిడిపేట అంజనేయస్వామి గుడి వద్ద మంగళవారం సమావేశం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కోల బలరాం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.లాల్‌బహుదూర్‌శాస్త్రి, కార్యదర్శి ఈశ్వరరావు, సింహాచలం, అప్పలస్వామి, ఎం.రాంబాబు పాల్గొన్నారు.

మిగిలిన మద్యం బాటిళ్లు ఎక్కడ!

నెల్లిమర్ల: మండలంలోని రామతీర్థం, కుమిలి జంక్షన్ వద్ద గత శుక్రవారం డీటీఎఫ్, ఎస్ఈబీ అధికారులు దాడులు నిర్వహించి ఓ వ్యక్తి నుంచి 40 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయా శాఖల అధికారులు మీడియాకు తెలిపారు. ఇంత వరకూ బాగానే ఉంది. అయితే ఆ రోజు అధికారులు స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలు 200 వరకూ ఉంటాయని రామతీర్థం గ్రామస్తులు చెబుతున్నారు. వార్తల్లో 40 మద్యం సీసాలు అని వచ్చేసరికి వారంతా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ నుంచి అధికారులు అన్ని సీసాలు పట్టుకుని వెళ్లారు... మిగతావి ఏమయ్యాయని వారు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఎస్ఈబీ సీఐ జీఎస్ రాజశేఖర్‌నాయుడు వివరణ కోరగా అది తమ పరిధిలోని విషయం కాదని చెబుతున్నారు.

27, 28 తేదీల్లో కార్మిక, రైతు మహా ధర్నా

విజయనగరం ఫూల్‌బాగ్: విజయవాడలో ఈ నెల 27, 28 తేదీల్లో జరిగే కార్మిక, రైతు మహాధర్నాను జయప్రదం చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.సూర్యనారాయ ణ పిలుపునిచ్చారు. ఎన్‌పీఆర్ భవన్‌లో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది.

జగనన్న పాలనలోనే.. సంక్షేమం, అభివృద్ధి


నెల్లిమర్ల: నగర పంచాయతీలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, దీంతో పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పలుచోట్ల మంగళవారం పార్టీ శ్రేణులు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించారు. సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించారు. రాష్ట్రానికి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి ఎందుకు కావాలో వివరించారు. కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


నెల్లిమర్ల రూరల్: కొండవెలగాడలో ఇంటింటా ప్రజాభిప్రాయ సేకరణలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాశినాయుడు తదితరులు


పూసపాటిరేగ: సీహెచ్ అగ్రహారంలో లబ్ధిదారులకు పథకాలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు అప్పలనాయుడు తదితరులు


దెంకాడ: గుణుపూరుపేట సచివాలయంలో సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ లక్ష్మి, ఎంపీపీ వాసుదేవరావు తదితరులు


భోగాపురం: చేపలకంచేరు సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి


విజయనగరం: నగరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ శ్రేణులు


విజయనగరం రూరల్: మలిచర్ల గ్రామంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ అప్పలనాయుడు

పేదలకు ఆపన్న హస్తం

- సీఎం సహాయ నిధి కింద రూ.3.75 లక్షలు అందజేసిన కోలగట్ల


సీఎం సహాయ నిధి చెక్కును బాధితులకు అందజేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు ఆపన్న హస్తం అందిస్తోంది ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నగరంలోని పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన 3 లక్షల 75 వేల రూపాయల చెక్కులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మంగళవారం తన నివాసంలో అందజేశారు. హుకుంపేటకు చెందిన పోలిపల్లి లహరికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.1,30,000, బాలాజీ నగర్‌కి చెందిన పేమరాజు రమాదేవికి రూ.1,80,000, గుంకలం గ్రామానికి చెందిన లెంక జగ్గు నాయుడుకు రూ.65 వేల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేద వర్గాలను ఆదుకోవడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక రకాల సహాయాలను అందిస్తున్నారన్నారు. తాను శాసనసభ్యునిగా ఎన్నికైన నుంచి ఇప్పటివరకు సుమారు కోటి రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద విడుదలైన నిధులను పలువురు లబ్ధిదారులకు అందించానన్నారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్యాన్ని అందించడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకంలో అనేక రోగాలను పొందుపరిచారని చెప్పారు. మెరుగైన వైద్యం కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లినా కూడా ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ వంటి రాష్ట్రాలలో కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్నప్పటికీ వాటికయ్యే ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్‌పర్సన్ లెంక వరలక్ష్మి, 33వ డివిజన్ కార్పొరేటర్ జివి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.


ఉమ కుటుంబ సభ్యులకు చెక్కును అందజేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత


విజయనగరం రూరల్: గరివిడి మండలం వెదుళ్లవలస గ్రామానికి చెందిన మన్యపురి ఉమ కాలు శస్త్ర చికిత్సకు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.లక్ష మంజూరైంది. చెక్కును మన్యపురి ఉమా కుటుంబ సభ్యులకు మంగళవారం అందజేశారు.

గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించినట్టే...


గోమాతలకు పూజలు నిర్వహిస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, తదితరులు

విజయనగరం టౌన్: గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించినట్లేనని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు. గోపాష్టమి వేడుకలను తమ గోశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గోవులకు పసుపు, కుంకుమలను సమర్పించి వాటికి ఆయన సతీమణి పుష్పాంజలి, కుమార్తె సిరి సహస్రతో కలిసి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

పైడితల్లి అమ్మవారి దేవస్థానం ఎస్‌ఏగా సూర్యనారాయణ


ఆలయ ఈఓ సుధారాణికి నియామక పత్రాలను అందజేస్తున్న సూర్యనారాయణ

విజయనగరం టౌన్: శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్‌గా(ఎస్‌ఏ) వి.సూర్యనారాయణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఆలయ ఈఓ కెఎల్.సుధారాణిని కలిసి నియామక పత్రాలను అందజేశారు. అన్నవారం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం నుంచి రెండేళ్ల పాటూ పైడితల్లి దేవస్థానంలో పని చేసేందుకు వచ్చారు. ఈ మేరకు ఆలయ అధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

ఐక్యతకు వేదికలు వన సమారాధనలు

- డిప్యూటి స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి


భోజనం వడ్డిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం: కార్తీక వన మహోత్సవాలు ఐక్యతకు, అభిమానాలకు వేదికగా నిలుస్తాయని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభిప్రాయపడ్డారు. మంగళవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్థానిక రాజారావు మేడ ఎదురుగా ఉన్న శ్రీకష్ణ మందిరంలో జరిగిన వన మహోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామిని వాసవి క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు వెత్సా శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి నేతత్వంలో అనేక ప్రజాహిత కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నగరాన్ని అన్ని రంగాలలో అభివద్ధి చేస్తున్న ఘనత కోలగట్లకే దక్కుతుందన్నారు. డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, వాసవి క్లబ్ ప్రతినిధులు నాగరాజు, శేఖర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడాకారులకు సత్కారం


క్రీడాకారులను సత్కరించి నగదు బహుమతి అందజేస్తున్న సత్యా విద్యా సంస్థ డైరెక్టర్ శశిభూషణరావు

విజయనగరం అర్బన్: రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో ప్రతిభ చూపిన పట్టణంలోని సత్య డిగ్రీ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులను సత్యా విద్యా సంస్థ డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఘనంగా సత్కరించి నగదు బహుమతి అందజేసారు. సత్కారం పొందిన వారిలో 10వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అంతర్ జిల్లాల వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ విజేతలు ఎస్.పల్లవి, సీహెచ్ శ్రీలక్ష్మి, అంతర్ యూనివర్సిటీ గేమ్స్‌లో తైక్వాండో విజేత షేక్‌నూరి న్నిష ఉన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంపీ సాయిదేవమణి, కళాశాల ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ చల్లా రాము, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోక కల్యాణార్థం గాయత్రీ మహాయజ్ఞం

విజయనగరం టౌన్: కుసుమంచి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుసుమంచి సుబ్బారావు ఆధ్వర్యంలో పూల్‌బాగ్‌లో ఉన్న సరస్వతీ శిశు మందిర్ ప్రాంగణంలో హరిద్వార్ గాయత్రీ పరివార్ గురువులతో గాయత్రీ మహాయజ్ఞాన్ని మంగళవారం నిర్వహించారు. సుమారు 125 మంది దంపతులు యజ్ఞంలో పాల్గొన్నారు.

యాదవులకు సముచిత స్థానం కల్పించాలి

విజయనగరం ఫూల్‌బాగ్: యాదవుల సామాజిక సమస్యలు, కుల గణన, రాజకీయాలపై చర్చా వేదిక స్థానిక కొత్తపేటలోని శ్రీ రాధాకృష్ణ యాదవ కల్యాణ మండపంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకుడు ముద్దాడ మధు మాట్లాడుతూ జిల్లాలో యాదవులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో యాదవులకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. కుల గణనలో ప్రతి ఒక్కరూ నమోదు అయ్యే విధంగా పని చేయాలన్నారు. యాదవులకు గొర్రెల పెంపకానికి పాల ఉత్పత్తిదారులకు వందశాతం సబ్సిడీతో రుణాలు ఇవ్వాలని అన్నారు. సంఘం నాయకులు రామకృష్ణ, ఆదిబాబు, గోపి, వెంకటరమణ పాల్గొన్నారు.

విద్యార్థుల విజయోత్సవ ర్యాలీ

విజయనగరం ఫూల్‌బాగ్: ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షలు సఫలమయ్యాయి. దీంతో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమం మంగళవారం కోట వద్ద జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.సౌమ్య మాట్లాడుతూ ఈ విజయానికి మద్దతు తెలిపిన విద్యార్థి లోకానికి, ప్రజానీకానికి కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి.రాము, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, పట్టణ కార్యదర్శి పి.రమేష్, సంధ్య, గుణ, షణ్ముఖ పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి


రోగులను పరామర్శిస్తున్న డిప్యూటీ సీఎం రాజన్నదొర

- డిప్యూటీ సీఎం రాజన్నదొర

విజయనగరం ఫోర్ట్: ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్న దొర అన్నారు. సాలూరుకు చెందిన కృష్ణయ్య, బంగారు దొర అనే ఇద్దరు రోగులు ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలోని ఎముకల వార్డులో చికిత్స పొందుతున్నారు. వారిని ఆయన మంగళవారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన చికిత్సను అందించాలని వైద్యులకు సూచించారు. ఆస్పత్రికి శస్త్రచికిత్సల కోసం వచ్చే వారికి సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ పీఏ రమణి, ఆర్ఎంఓ డాక్టర్ సురేష్‌బాబు, ఆర్థో విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మణికుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పూడి వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకూ 'సంక్షేమం'


లబ్ధిదారులకు సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు, అధికారులు

విజయనగరం రూరల్: గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో గ్రామాల్లో మిగిలి ఉన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, ప్రతి గడపకూ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని విజయనగరం ఎంపీపీ మామిడి అప్పలనాయుడు అన్నారు. మండలంలోని రీమాపేట పంచాయతీలో మంగళవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామంలో ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వివరించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని తెలిపారు. సంక్షేమ సారథి పాలనను మరోసారి బలపరచాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా వెంకటరావు, ఈఓపీఆర్డీ తిరుపతినాయుడు, గ్రామ సచివాలయ సిబ్బంది, వైఎస్సార్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 10న నాగవంశీయుల కార్తీక సమారాధన


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాగవంశ సంక్షేమ సంఘం ప్రతినిధులు

విజయనగరం: విజయనగరం నాగవంశ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 10న రామనారాయణం దగ్గర గల తోటలో నాగవంశీయుల కార్తీక సమారాధన నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షుడు అవనాపు విక్రమ్ తెలిపారు. ఈ మేరకు నాగవంశ సంక్షేమ సంఘ భవనంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంఘ అభ్యున్నతి, సంఘం బలోపేతం చేయడానికి తీసుకున్న చర్యలను అవనాపు విక్రమ్ వివరించారు. డిసెంబర్ 10న జరిగే కార్తీక సమారాధన కార్యక్రమంలో నాగవంశీయులు అంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆనందోత్సాహాల మధ్య కార్యక్రమాన్ని జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన నాగవంశీయ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను అందిస్తామని తెలిపారు. సమావేశంలో కాళ్ల గౌరి శంకర్, అవనాపు విజయ్, గాడు అప్పారావు, కంటుబుక్త శ్రీనివాసరావు, గాడు వెంకట భానోజీరావు, పోలుబోతు మోహనరావు, రాయన నారాయణరావు, నామాల సర్వేశ్వరరావు, తాలాడ సత్యారావు, డొంకర శ్రీనివాసరావు, బొడ్డు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి


నిరాహార దీక్షల్లో పాల్గొన్న ఆర్టీసీ ఎస్ఎంయుఏ కార్మికులు

విజయనగరం అర్బన్: దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆర్టీసీ ఎస్ఎంయుఏ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సంఘం జోనల్ కమిటీ పిలుపు మేరకు స్థానిక ఆర్టీసీ కాంప్లెక్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన నిరాహార దీక్ష శిబిరంలో ఈ మేరకు పలువురు మాట్లాడారు. అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలని 1/2019 సర్క్యులర్ అమలు పరచాలని యూనియన్ నాయకులపై కక్ష సాధింపులు విడనాడాలని కోరారు. మహిళా సిబ్బందిపై కక్ష సాధింపులు మానుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పీజీ రాఫెల్, బీఎస్ రాములు ప్రారంభించిన నిరాహార దీక్షలకు ముఖ్యఅతిథిగా సంఘం రాష్ట్ర కోశాధికారి పీవీవీ మోహన్ హాజరయ్యారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కె.సత్యం, కె.చంద్రమౌళి, డి.రామారావు, ఎ.రాజయ్య, బీవీ రమణ, ఎం.సుజాత, ఏకే కుమారి, కె.భారతి, కేఎస్ రావు తదితరులు పాల్గొన్నారు.


శిబిరంలో పాల్గొన్న ప్రజలు

వైద్య శిబిరాలతో ప్రయోజనం

దెంకాడ: వైద్య శిబిరాలతో వైద్య సేవలు అందించడం రోగులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని చింతలవలస ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వైఎంసీ శేఖర్, డీఎస్ఎస్.మోహన్‌కుమార్ అన్నారు. డాక్టర్ పీవీజీ రాజు శత జయంత్యుత్సవాల్లో భాగంగా ఎంవీజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నెల్లిమర్ల మిమ్స్ ఆస్పత్రి వారితో కలిసి విజయనగరం మండలంలోని ధర్మపురం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. 57 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. 16 మందికి శస్త్ర చికిత్సకు రిఫర్ చేశారు. ఎంవీజీఆర్ స్వేచ్ఛ వలంటీర్లు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నూతన సాంకేతికతను వివరించారు. లాక్ టెక్నాలజీ, రోబోటిక్ పరికరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ ఎన్.షణ్ముఖరావు, ఎన్ఎస్ఎస్, స్వేచ్ఛ వలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కోలగట్ల అభినందన


విద్యార్థులను అభినందిస్తున్న కోలగట్ల

విజయనగరం: గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విజేతలను ఆయన అభినందించారు. గ్రంథాలయ వారోత్సవాలలో వివిధ అంశాలలో గెలుపొందిన విద్యార్థులకు కోలగట్ల స్వగృహంలో ఆయన అభినందించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. ఇందుకు గ్రంథాలయ వారోత్సవాలు చక్కని వేదికగా నిలిచాయన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది రాజు తదితరులు పాల్గొన్నారు.